Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, అక్టోబరు 8, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## భౌతికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి



స్టాక్‌హోమ్ అక్టోబర్ 7 : ఈ ఏడాది భౌతికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి దక్కింది. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ దేవరేట్, జాన్ ఎం మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డును ప్రకటించారు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో సంభవించే ఎనర్జీ క్వాంటిజేషన్‌పై చేపట్టిన డిస్కవరీకి గుర్తింపుగా వారిని ఈ పురస్కారం వరించింది. ఓ చిప్‌పై నిర్వహించిన పరీక్షల ద్వారా క్వాంటమ్ ఫిజిక్స్ గురించి ఆ శాస్త్రవేత్తలు వెల్లడించారు. క్వాంటమ్ మెకానికల్ టన్నెలింగ్ గురించి కూడా ఎలక్ట్రిక్ సర్క్యూట్

(మిగతా 2వ పేజీలో)

# నవీన్ యాదవ్ పేరుకే ప్రాధాన్యం



హైదరాబాద్, అక్టోబరు 7, (వాయిస్ టుడే )

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి ఎంపిక ఆలస్యమవుతోంది. ఉపఎన్నికపై చర్చించేందుకు, అభ్యర్థిని ఖరారు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి .. పార్టీ అధ్యక్షుడు ఖర్గేతో సమావేశం అయ్యేందుకు బెంగళూరు వెళ్లారు. యాదవ్ సామాజికవర్గానికి టిక్కెట్ కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించుకున్నారు. గతంలో మజ్లిస్ తరపున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్నారు. ఆయన వైపు రేవంత్ మొగ్గు చూపుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు మూడు రోజులు స్థానిక నేతలు, కార్యకర్తలతో చర్చలు జరిపి నాలుగు పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో ప్రధానంగా బొంతు రామ్మోహన్, నవీన్ యాదవ్ పేర్లు ఎక్కువగా ప్రచారంలోకి వస్తున్నాయి. నవీన్ యాదవ్ కుటుంబానికి స్థానికంగా పట్టు ఉంది. చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడిగా ఆయన నియోజకవర్గంలో కీలకంగా ఉంటారు. మజ్లిస్ తరపున నవీన్ యాదవ్ ఓ సారి పోటీ చేశారు. 2014లో మజ్లిస్ తరపున పోటీ చేసి .. 9వేల ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు. 2019లో బీఆర్ఎస్ తో అవగాహన కారణంగా మజ్లిస్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. సొంత బలంతోనే మూడో స్థానంలో నిలిచారు. 2023లోనూ అదే అవగాహన కొనసాగడంతో మజ్లిస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పుడు రేవంత్ ఆయన కుటుంబం మాస్ పవర్ పై నమ్మకంతో వారికే టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థిత్వం కోసం మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. యాదవ సామాజికవర్గానికి ఇవ్వాలంటే తనకే ఇవ్వాలంటున్నారు. అయితే ఆయన స్థానికుడు కాదు. పాతబస్తీకి చెందిన నేత కావడంతో జూబ్లిహిల్స్ లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చని చెబుతున్నారు. మరికొంత మంది టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నా.. స్థానకి బలం.. వ్యక్తిగత బలం అన్నీ కలిసి వచ్చి నవీన్ యాదవే అందరికీ కనిపిస్తున్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నిక.. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు చాలా ముఖ్యం. ఉపఎన్నికల్లో గెలిస్తే.. ప్రజాభిప్రాయం.. కాంగ్రెస్ కు అనుకూలంగా ఉందని అనుకుంటారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ యాదవ్ లేదా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీనికోసం భారీ ఎత్తున లాబీయింగ్ కూడా జరుగుతోందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ యాదవ్ సామాజిక వర్గానికి

(మిగతా 2వ పేజీలో)

# తీన్మార్ మల్లన్న కోర్టులో ఊరట



హైదరాబాద్, అక్టోబరు 7, (వాయిస్‌టుడే )

ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన పార్టీ గుర్తింపు, గుర్తుకు సంబంధించిన అభ్యర్థనను పరిశీలించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న మల్లన్నకు ఊరట లభించినట్లయింది. ఇటీవల తాను స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి గుర్తింపునిచ్చి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గుర్తును కేటాయించాలని కోరుతూ తీన్మార్ మల్లన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎరుపు, ఆకుపచ్చ రంగుల జెండా మధ్యలో పిడికిలి, కార్మిక చక్రం, వరి కంకులతో పార్టీ పతాకాన్ని రూపొందించారు. 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాలను జెండాపై ముద్రించారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో పార్టీ గుర్తింపు, గుర్తు కేటాయింపునకు గల అవకాశాలను ఎన్నికల సంఘం పరిశీలించనుంది.



# రాకేష్ కిషోర్‌ను సస్పెండ్ చేసిన బార్ కౌన్సిల్

# పొన్నం మా జాతిని అవమానించారు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన





హైదరాబాద్, అక్టోబరు 7 (వాయిస్ టుడే )

ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మంత్రుల మధ్య వివాదాన్ని రేపాయి. మీటింగ్ లో పాల్గొన్న సందర్భంగా పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. మాదిగలు అంటే అంత చిన్న చూపా అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అన్న మాటను సమర్థించుకొని ఇప్పటివరకు స్పందించలేదంటే.. పొన్నం ప్రభాకర్ విజ్ఞతకే వదిలేస్తున్నా అని అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. నీ సహచర మంత్రిని దళితుడ్ని అంత మాట అంటే చూస్తూ ఉంటావా అని వివేక్ తీరుపై సైతం అడ్లూరి అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తనకు మద్దతు తెలిపిన వారికి, స్పందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మనకు సమయం విలువ, జీవితం గురించి తెలుసు.. కానీ వారికేం తెలుసు ఆ దున్నపోతుకు అంటూ మాట్లాడారు. ఆ సమయంలో మైక్‌లు ఆయన మాటలు బయటకు వినిపించాయి. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనపై చేసిన వ్యాఖ్యలు, తానొక్కడిని కాదు.. మాదిగలు మొత్తాన్ని అవమానించడమే అన్నారు. 'నేను మంత్రి కావడం, మా సామాజిక వర్గంలో పుట్టడం నా తప్పా?. ఇప్పటికైనా

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో టీడీపీ... భారీ స్కెచ్

హైదరాబాద్, అక్టోబరు 7, (వాయిస్ టుడే )

తెలంగాణలోపార్టీ బలోపేతం పై చంద్రబాబు ఫోకస్ పెట్టారా? మెల్లగా పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నారా? స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారా? గ్రేటర్ విశాఖలో సత్తా చాటాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఇలానే ఉన్నాయి. కొద్ది రోజుల కిందట తెలంగాణ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకుండా.. క్రమేపి పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వివిధ కారణాలతో పార్టీని వీడిన వారిని రప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా బిఆర్ఎస్ లో ఉన్న పూర్వ టిడిపి నేతలతో మంతనాలు చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే తెలుగుదేశం పార్టీ తెలంగాణలో యాక్టివ్ కావడం ఖాయం. అయితే మొన్నటి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ ఉద్దేశం కూడా అదేనని తెలుస్తోంది.అయితే ముందుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష స్థానాన్ని భర్తీ చేస్తారని తెలుస్తోంది. 2023 తెలంగాణ ఎన్నికలకు ముందు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. అప్పటినుంచి టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. తెలంగాణలో ఎన్నికలు జరిగిన సమయానికి ఏపీలో చంద్రబాబు అరెస్టయ్యారు. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో వ్యూహాత్మకంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంది తెలుగుదేశం పార్టీ. అయితే చంద్రబాబు నిర్ణయాన్ని విభేదించారు కాసాని జ్ఞానేశ్వర్. అప్పటికే తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేయగలిగారు జ్ఞానేశ్వర్. పోటీ నుంచి తప్పుకోవడంతో జ్ఞానేశ్వర్ పునరాలోచనలో పడ్డారు. కెసిఆర్ పిలుపుతో బి ఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కానీ అప్పటి నుంచి టీటీడీపీ అధ్యక్ష పదవిని భర్తీ చేయలేదు చంద్రబాబు.అయితే ఇప్పుడు అధ్యక్ష పదవి కోసం ముగ్గురు నేతల మధ్య పోటీ జరుగుతున్నట్లు సమాచారం. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగారు కృష్ణారెడ్డి. తరువాత టిడిపిని వీడి

(మిగతా 2వ పేజీలో)



# 13 నుంచి కాలేజీల బంద్



# చేశాం... చెప్పుకోలేకపోయాం

కడప అక్టోబరు 7, (వాయిస్ టుడే )

మేం చేసింది చెప్పుకోలేకపోయాం. ప్రజలకు అన్నీ చేశాం కానీ వాటిని ప్రచారం చేసుకోలేకపోయాం.. ఇటీవల జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణుల వద్ద వ్యక్తం చేసిన బాధ ఇది. అయితే ఆయన బాధకు కారణం కూటమి ప్రభుత్వం చర్యలు. ఒకవైపు అభివృద్ధి చేస్తోంది. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎక్కడా ఆర్భాటం చేయడం లేదు. కానీ ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం పనులు వెళుతున్నాయి. ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. అలాగని వైసీపీ మాదిరిగా వాలంటీర్లు లేరు. ఐ ప్యాక్ లాంటి టీం కూడా లేదు. అయినా సరే కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

బుధవారం, అక్టోబరు 8, 2025

# రాకేష్ కిషోర్‌ను సస్పెండ్ చేసిన బార్ కౌన్సిల్

**న్యూఢిల్లీ అక్టోబరు 7 (వాయిస్ టుడే )**



భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ మీద సుప్రీంకోర్టులో న్యాయవాది రాకేష్ కిషోర్ షూ విసిరే ప్రయత్నం చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. విష్ణుమూర్తి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సీజేఐ ఇటీవల చేసిన వ్యాఖ్యలతో లాయర్ రాకేష్ ఆవేశానికి లోనై దాడికి యత్నించారు. అయితే జరిగిన ఘటనపై సుప్రీంకోర్టు లాయర్ రాకేష్ కిశోర్ ఆశ్చర్యకరమైన ప్రకటన చేశారు. దీనిపై తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని అన్నారు. రాకేష్ కిషోర్ ఎందుకు అలా చేశారో కూడా చెప్పారు.ఖజురహోలోని ఒక దేవాలయంలో విష్ణువు విరిగిన విగ్రహాన్ని పునరుద్ధరించడానికి సంబంధించిన పిటిషన్ CJI బీఆర్ గవాయ్ విచారణ చేస్తున్నారు. 'హిందుస్థాన్ టైమ్స్' నివేదిక ప్రకారం, లాయర్ రాకేష్ కిషోర్ మాట్లాడుతూ.. "ఒక దైవిక శక్తి నన్ను అలా దాడి చేయాలని సూచించింది. నేను జైలుకు వెళ్ళి ఉంటే బాగుండేది, నా కుటుంబం నేను చేసిన పనితో సంతోషంగా లేదు. వారు నన్ను అర్థం చేసుకోలేకపోతున్నారు" దేవుడు శాసించాడు.. నేను పాటించాను అనే తరహాలో లాయర్ రాకేష్ కిశోర్ చెప్పిన మాటలు విని అంతా ఆశ్చర్యపోతున్నారు. కానీ తన చర్యపై ఎలాంటి పశ్చాత్తాపం లేదని చెప్పారు. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్. గవాయిపై షూ విసిరే ప్రయత్నం చేసిన కేసులో నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్‌ను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (BCI) తక్షణమే సస్పెండ్ చేసింది. ఈ సంఘటన అక్టోబర్ 6 ఉదయం 11:35 గంటలకు జరిగింది. 71 ఏళ్ల న్యాయవాది రాకేష్ కిషోర్ సీజేఐ గవాయిపై షూ విసిరే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే రాకేష్ కిషోర్‌ను అదుపులోకి తీసుకున్నారు. BCI అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది మనన్ కుమార్ మిశ్రా విడుదల చేసిన తాత్కాలిక సస్పెన్షన్ ఉత్తర్వులో, నిందితుడి ప్రవర్తన కోర్టు గౌరవానికి విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. న్యాయవాదుల ప్రవర్తనా నియమావళి, అడ్వకేట్స్ చట్టం, 1961 నిబంధనలను రాకేష్ కిషోర్ ఉల్లంఘించారని పేర్కొన్నారు.సస్పెన్షన్ సమయంలో నిందితుడైన న్యాయవాది రాకేశ్ కిషోర్ ఏ కోర్టులోనూ, అధికారం లేదా ట్రిబ్యునల్‌లో వాదనలకు హాజరు కాలేరు. ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని BCI తెలిపింది. అయితే తన చర్యను లాయర్ ఇప్పటికీ సమర్థించుకుంటున్నారు. ఆయన తన చర్యలపై పశ్చాత్తాపం చెందడం లేదు. పైగా దైవ శక్తి సూచించడంతోనే సీజేఐ గవాయ్ మీద తాను దాడికి యత్నించానని చెబుతున్నారు. కానీ తన చర్యతో కుటుంబసభ్యులు అసంతృప్తిగా, తన మీద కోపంగా ఉన్న కారణంగా.. తాను జైలుకు వెళ్లినా బాగుండేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సుప్రీంకోర్టు పరిపాలన విభాగం రాకేశ్ కిషోర్ పై పై అధికారికంగా ఫిర్యాదు చేయలేదు. దాంతో పోలీసులు ఎటువంటి చట్టపరమైన చర్య తీసుకోలేదు. మూడుగంటల పాటు ప్రశ్నించిన అనంతరం లాయర్‌ను విడుదల చేశారు. అతని షూస్, పేపర్లను కూడా తిరిగి ఇచ్చారు. ఆ పేపర్లో 'హిందూస్తాన్ సనాతన ధర్మాన్ని అవమానించడాన్ని సహించదు' అని రాసి ఉందని పోలీసులు తెలిపారు. ఖజురహా ఆలయంపై వ్యాఖ్యలతో న్యాయవాది ఆగ్రహం సెప్టెంబర్ 16న జరిగిన విచారణ సందర్భంగా గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్ లోని ఖజురహా ఆలయంలో విష్ణు విగ్రహాన్ని పునర్నిర్మించి తిరిగి ప్రతిష్ఠించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను కొట్టివేశారు. ఇది లాయర్ రాకేష్ కిశోర్‌కు కోపాన్ని తెప్పించింది. మీరు విష్ణువుకు గొప్ప భక్తుడని అంటున్నారు. ఏదైనా చేయాలని దేవుడ్ని ప్రార్థించాలని సీజేఐ గవాయ్ చేసిన వ్యాఖ్యలతో లాయర్ రాకేశ్ కిషోర్ కోపంతో నిన్న దాడికి యత్నించారు. ఈ స్థలం భారత పురావస్తు సర్వే సంస్థ (ASI) సంరక్షణలో ఉందని, పునరుద్ధరణకు ముందు ఆ శాఖ అనుమతి తీసుకోవాలని సీజేఐ పేర్కొన్నారు.

# చేశాం...చెప్పుకోలేకపోయాం

ప్రజల్లోకి వెళ్తున్నాయి. దీనిని చూసి జగన్మోహన్ రెడ్డి తలలు పట్టుకుంటున్నారు. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఆయన తేడా గుర్తించలేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వాలంటీర్లు ఉండేవారు. ప్రతి 50 కుటుంబాల బాధ్యతలను చూసేవారు. వారే ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేవారు. చక్కటి చిరునవ్వుతో లబ్ధిదారులను పలకరించేవారు. అయితే ఆ పింఛన్ అందిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. అసలు ప్రజా ప్రతినిధులతో సంబంధం లేదని.. వాలంటీర్ల చొరవతోనే తమకు పింఛన్లు అందుతున్నాయని భావించేవారు లబ్ధిదారులు. అస్సలు పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు, మంత్రుల జోక్యం ఉండేది కాదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అలా కాదు. సీఎం చంద్రబాబు ప్రతినెలా ఒకటో తేదీన ఏదో ఒక జిల్లాకు వెళ్తున్నారు. స్వయంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల సైతం ప్రజల్లోకి వెళ్లి పింఛన్లు అందించగలుగుతున్నారు. తద్వారా సంక్షేమ పథకాలు బాగానే అమలు చేస్తున్నామని.. బాధ్యతగా పర్యవేక్షిస్తున్నామని ప్రజలకు సంకేతాలు పంపగలుగుతున్నారు.ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోల్లోనే ప్రయాణించి వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది మంది ఆటో డ్రైవర్ల సమక్షంలో పథకాన్ని ప్రారంభించారు. వీలున్నంతవరకు ఎటువంటి హడావిడి లేకుండా.. ఆటో డ్రైవర్లతో మమేకం అయ్యారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఏదో చేస్తుందన్న ఆలోచనను ప్రజల్లోకి పంపగలిగారు.అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం తాము ఎన్నో చేశామని.. చెప్పుకోలేకపోయామన్న బాధ వెనుక.. కూటమి ప్రభుత్వ చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అప్పట్లో ప్రభుత్వ పథకం అమలు చేసిన క్రమంలో మీడియాకు ప్రకటనలు ఇచ్చేవారు. వాలంటీర్లతో పని పూర్తి చేయించేవారు. తాను మాత్రం తాడేపల్లిలో బటన్ నొక్కేవారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులకు, ముఖ్య నాయకులకు ఎటువంటి పని లేకుండా చేసేవారు. ఆ విషయాన్ని మరిచి తాము అన్నీ చేశామని.. కానీ చెప్పుకోలేకపోయామన్న బాధ పడుతున్నారు. కానీ అసలు విషయాన్ని గ్రహించారు కానీ.. ఆయన ఎట్టి పరిస్థితుల్లో చెప్పుకోలేరు.

# ఈ దశలో జోక్యం చేసుకోలేం

## గ్రూప్-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు ధర్మాసనం



న్యూఢిల్లీ: గ్రూప్-1 సర్వీసుల నియామకాల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మంగళవారం ఊరట లభించింది. ఈ అంశంపై దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ప్రధాన అప్పీళ్లు హైకోర్టులో ఈ నెల 15న విచారణకు రానున్నందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. అయితే ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే నియామకాలన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉండాలని తేల్చిచెప్పింది. అదే సమయంలో ఆయా పోస్టుల్లో నియమితులైన వారికి ఎలాంటి సమానత్వ హక్కులు వర్తించవని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జొయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ అంశంపై వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాలని హైకోర్టుకు సూచించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల మార్కులు, ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఈ ఏడాది సెప్టెంబర్ 9న తీర్పు ఇచ్చారు. సమాధాన పత్రాలను సరైన మోడరేషన్‌తో తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా కొత్తగా మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ తీర్పును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తోపాటు ఎంపికైన కొందరు అభ్యర్థులు హైకోర్టులోని డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు. ఈ అప్పీళ్లను విచారించిన డివిజన్ బెంచ్.. సింగిల్ జడ్జి తీర్పుపై స్టే విధిస్తూ సెప్టెంబర్ 24న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్రభుత్వం ఒకవేళ నియామకాలు చేపడితే అవి రిట్ అప్పీళ్ల తుది తీర్పునకు లోబడి ఉండాలని షరతు విధించింది. డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



# టూరిస్ట్ బస్సుపై విరిగిపడ్డ కొండచరియలు.. 15 మంది మృతి

బిలాస్‌పూర్: హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. టూరిస్ట్ బస్సుపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 15 మంది మృతిచెందారు. పలువురు గాయపడ్డారు. బస్సు శిథిలాల కింద చిక్కుకుపోయింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. బల్లూ బ్రిడ్జ్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో ముగ్గురిని సురక్షితంగా బయటికి తీసినట్లు బిలాస్‌పూర్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉందని అధికారులు పేర్కొన్నారు. బస్సు.. హర్యానాలోని రోహ్తక్ నుంచి బిలాస్‌పూర్ సమీపంలోని ఘుమార్విన్ వైపు వెళ్తుండగా, ఝుండూత అసెంబ్లీ నియోజకవర్గంలోని భలుఘాట్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదంపై ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# సమ్మక్క వర్శిటీకి రూ.800కోట్లు

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



హైదరాబాద్ : దేశంలో అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా స మ్మక్క-సారక్క ఏర్పాటవుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. రూ.800 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు. గిరిజన భాషలైన కోయ, బంజారా, గోండుతో రూపొందించిన లోగోను మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు అధికంగా ఉండే ప్రాంతంలో సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ రిసెర్చ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఇది దేశంలోనే అత్యుత్తమ రీసెర్చ్ వర్సిటీగా నిలుస్తుందన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవడానికి అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణలో హిందీ, మరాఠాతో పాటు స్థానిక భాషలనూ మెరుగుపరిచేందుకు ఈ ట్రైబర్ యూనివర్సిటీ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈ వర్సిటీ గురించి విభజన చట్టంలో పొందుపరచనప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన తెలిపారు. తానూ ఈ వర్సిటీని సందర్శిస్తానని, అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భరోసా ఇచ్చారు.ఇదిలాఉండగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక సమ్మక్క-సారక్క పేరిట యూనివర్సిటీని నెలకొల్పడం తెలంగాణ ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ వర్సిటీకి ఎనిమిది వందల కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్సిటీ ద్వారా విద్యా రంగంలో తెలంగాణకు మరింత పేరు ప్రఖ్యాతులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# భౌతికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి

ద్వారా పరీక్షించారు. క్వాంటమ్ మెకానికల్ లక్షణాల గురించి మాక్రోస్కోపిక్ స్థాయిలో పరీక్షలు చేపట్టవచ్చు అని ఈ శాస్త్రవేత్తలు నిరూపించారు.కంప్యూటర్ మైక్రోచిప్స్‌లో ఉండే ట్రాన్సిస్టర్స్ ఆధారంగా క్వాంటమ్ టెక్నాలజీ ఎంత ప్రభావితమైందో అర్థం చేసుకోవచ్చు. రాబోయే తరాలకు చెందిన క్వాంటమ్ టెక్నాలజీ డెవలప్ చేసే రీతిలో పరిశోధనలు జరిగినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది. క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ, క్వాంటమ్ కంప్యూటర్స్, క్వాంటమ్ సెన్సార్స్ అంశాల్లో శాస్త్రవేత్తల అధ్యయనం ఉపయోగపడుతుందని కమిటీ తెలిపింది.

# నవీన్ యాదవ్ పేరుకే ప్రాధాన్యం

ఇవ్వాలనుకుంటే.. నవీన్ యాదవ్‌కు ఇచ్చే అవకాశం ఉందని టాక్. నవీన్‌కు అన్నివర్గాల ప్రజల, పార్టీ సీనియర్ల మద్దతు ఉంది. మరోవైపు, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వచ్చిన హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా జూబ్లీహిల్స్ టికెట్ కోసం పోటీపడుతున్నారు. అయితే ఆయన్ను ఔట్‌సైడర్‌గా భావిస్తున్నారట పార్టీ క్యాడర్. అందుకే నవీన్ యాదవ్‌కే టికెట్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ నిపుణులు అంటున్నారు.అభ్యర్థిని ఎంపిక చేసే క్రమంలో కాంగ్రెస్ సమీకరణాలపై కూడా చర్చ జరుగుతోంది. ఈ మధ్య కాలంలో అభ్యర్థి కోసం ఒక వ్యక్తిని పరిశీలించేటప్పుడు.. అతడి వ్యక్తిత్వం, చరిత్ర గురించి మాత్రమే పరిగణలోకి తీసుకోవట్లేదని విశ్లేషకులు అంటున్నారు. వాటితో పాటు అతడి వద్ద డబ్బులున్నాయా, అతడు లేదా ఆమె గెలుపు గుర్రాలేనా అనే ప్రాతిపదికపైనే.. అభ్యర్థులను ఖరారు చేస్తున్నట్లు చెబుతున్నారు.ఇందులో ఎంత నిజం ఉందో పక్కకు పెడితే.. రానున్న రోజుల్లో డబ్బు, పలుకుబడి ఎన్నికలను శాసిస్తాయని స్పష్టమవుతోంది. ప్రత్యర్థిని తట్టుకుని నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలంటే.. వారి కంటే బలమైన వ్యక్తిని రంగంలోకి దింపాల్సి ఉంటుంది. ఈ లెక్కన రాజకీయ పార్టీలు పోటీ పడితే.. సామాన్యుడికి రాజకీయ ప్రాతినిధ్యం అందని ద్రాక్షలా పరిణమిస్తుందంటే అతిశయోక్తి కాదు.లేకపోతే.. వ్యతిరేకత ప్రారంభమయిందని చెప్పుకుంటారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే అభ్యర్థి ఎంపిక విషయంలో హైకమాండ్ కు తన అభిప్రాయం స్పష్టంగా చెప్పి.. నవీన్ యాదవ్ పేరును ఖరారు చేయించాలని ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ ఇప్పటికే మాగంటి సునీత పేరును ఖరారు చేసింది. ఆమె ప్రచారం చేసుకుంటున్నారు. నవీన్ యాదవ్ కూడా బస్తీల్లో ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు.

# పొన్నం మా జాతిని అవమానించారు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన

పొన్నం ప్రభాకర్ తన తప్పును ఒప్పుకుని క్షమాపణలు చెబితే ఆయన గౌరవం పెరుగుతుంది. ఆయన లాగా అహంకారంగా మాట్లాడడం నాకు రాదు. కానీ మా జాతిని మొత్తం అవమానపరిచినంత పని చేశాడు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహించక పోతే ఎలా' అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు చేస్తూనే, మంత్రి వివేక్ వెంకట్ స్వామి తీరుపై సైతం అడ్లూరి లక్ష్మణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదన్నారు. తన పక్కన వివేక్ కూర్చోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహచర మంత్రిని, తోటి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవమానం జరుగుతుంటే చూస్తూ కూర్చొన్నారు. కనీసం ఈ విషయాన్ని ఖండించలేదని తెలిపారుతాను త్వరలోనే ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా అన్నారు అడ్లూరి లక్ష్మణ్. సాధ్యమైనంత త్వరలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్రం ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లను కలుస్తానని తెలిపారు. తమ సామాజిక వర్గానికి జరిగిన అన్యాయాన్ని వివరించి న్యాయం కోరతానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

# 13 నుంచి కాలేజీల బంద్

**హైదరాబాద్, అక్టోబరు 7, (వాయిస్ టుడే )**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలు మరోమారు మూతపడనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల నిర్వహణ సంఘం ప్రకటన వెలువరించింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేకుంటే అక్టోబర్ 13 నుంచి ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు మూసివేయనున్నట్లు పేర్కొంది. గత నెలలో రూ.900 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అక్టోబర్ 1 వరకు కేవలం రూ.300 కోట్లు మాత్రమే చెల్లించిందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. దసరాకు ముందు మరో రూ.600 కోట్లు, దీపావళికి ముందు అదనంగా రూ.600 కోట్లు విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు పెండింగ్ బకాయిలు చెల్లించలేదని ఆయన అన్నారు.మిగిలిన బకాయిలను అక్టోబర్ 12 నాటికి విడుదల చేయాలని, లేదంటే అక్టోబర్ 13 నుంచి అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు మూసివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సంఘానికి మద్దతు తెలుపుతూ దసరాకు ముందు రూ.1,200 కోట్లు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ దాదాపు రూ.10 వేల కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించడంలో విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.కాగా ప్రైవేట్ కాలేజీలు ఫీజు రీయంబర్స్‌మెంట్ అంశంపై సమ్మె చేస్తామని బెదిరించడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను అసోసియేషన్ తో చర్చలు జరిపేందుకు సీఎం రేవంత్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఈ వారం కళాశాల యాజమాన్యాలతో సమావేశమయ్యే అవకాశం ఉంది.

# తెలంగాణలో టీడీపీ... భారీ స్కెచ్

గులాబీ కండువా కప్పుకున్నారు. కానీ ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తీగల కృష్ణారెడ్డి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏకంగా సైకిల్ ఎక్కేశారు. మరోవైపు మాజీ మంత్రి బాబు మోహన్ సైతం ముందుగా గులాబీ పార్టీలోకి వెళ్లారు. తరువాత బిజెపిలో చేరారు. చివరకు పాత పార్టీ సైకిల్ ఎక్కేశారు. అయితే ఈయన సైతం అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అరవింద్ కుమార్ గౌడ్ ఆ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఈయన సీనియర్ నేత దేవేందర్ గౌడ్ మేనల్లుడు. పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. అయితే ఈ ముగ్గురు నేతల్లో ఎవరికో ఒకరికి పదవి ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది.మరోవైపు గులాబీ పార్టీ నుంచి చాలామంది నేతలు టిడిపి వైపు వస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. మొన్న ఆ మధ్యన పార్టీ హైకమాండ్తో విభేదించిన కేసీఆర్ కుమార్తె కవిత టిడిపిలో చేరుతారని తెగ ప్రచారం నడిచింది. మరోవైపు మాజీ మంత్రి మల్లారెడ్డి, నామా నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన కమ్మ సామాజిక వర్గం నేతలు ఎక్కువగా టిడిపి వైపు టర్న్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే చంద్రబాబు సైతం స్థానిక రాజకీయాలను అనుసరించి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థలతోపాటు జీవీఎంసీ ఎన్నికల్లో ఉనికి చాటుకొని.. క్రమేపి పార్టీని అభివృద్ధి చేసి పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జల మండలి కార్యాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావుతో కలిసి వాటర్ వర్క్ ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి, రామంతా పూర్ లో వాటర్ వర్క్స్ కి సంబంధించి 2 కోట్ల 50 లక్ష రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భగా గంధం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ కి 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా 1). ఇంద్రానగర్. లేయింగ్ ఆఫ్ 100 ఎం ఎం దయ .హౌస్ నెంబర్ 3-6-99 నుండి 3-6-102/ఎ,వాటర్ లైన్, ఎస్టిమేషన్ 3.20 లక్షలు,2). రవీందర్ రెడ్డి నగర్ .లేయింగ్ ఆఫ్ 303/200 ఎమ్ ఎమ్ దయ ,ఎస్ డబ్ల్యూ జి సేవర్ లైన్, ఎస్టిమేషన్ ,23 లక్షలు,

3). సత్య నగర్ .లేయింగ్ ఆఫ్ 300/200 ఏం ఏం దయ ,ఎస్డబ్ల్యూజే ,సేవర్ లైన్ ,ఎస్టిమేషన్ 25 లక్షలు,

4). లక్ష్మీ శ్రీకాంత్ నగర్. లేయింగ్ ఆఫ్ 300/200 ఎం ఎం దయ ,ఎస్ డబ్ల్యూజి సేవర్ లైన్ ,ఎస్టిమేషన్ 41 లక్షలు. 5). శ్రీనగర్ కాలనీ. రీ మోడలింగ్ ఆఫ్ ఎక్సిస్టింగ్ 200 ఎంఎం డయా ,సేవర్ లైన్ ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర హౌస్ నెంబర్ 3-3-5/51/12/జి/1 ,ఎస్టిమేషన్ 18 లక్షలు,

6). శ్రీనగర్ కాలనీ. కమాన్ కింద ,రీ మోడలింగ్ ఆఫ్ ఎగ్జిస్టింగ్ 300 ఎమ్ ఎమ్ డయ .ఎస్ డబ్ల్యూజి సేవర్ లైన్ ,హౌస్ నెంబర్ 3-3-5/42/%ఖ% ఎస్టిమేషన్ ,30 లక్షలు, 7) శ్రీనగర్ కాలనీ, రీ మోడలింగ్ ఆఫ్ ఎగ్జిస్టింగ్ 200ఎం ఏం,డయా ఎస్డబ్ల్యూజీ సెవెరల్ లైన్ విత్ 300 డబ్ల్యూ జి సైబర్ లైన్, ఎస్టిమేషన్ 17 లక్షలు మంజూరు చేయించారు.



## అంబేద్కర్ భవనం ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(వాయిస్ టుడే)బీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి 14 వ వార్డు అంబేద్కర్ భవనం శిథిలావస్థకు చేరడంతో గత సెప్టెంబర్ నెలలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా స్వయాన శిథిలావస్థకు చేరిన భవనాన్ని హన్మంత్ రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులతో వెంటనే కలెక్టర్ తో మాట్లాడి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని వెంటనే తొలగించి జి ప్లస్ వన్ భవనాని నిర్మించడానికి తదుపరి కార్యాచరణ చేయవలసిందిగా అధికారులను కోరిన వెంటనే జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చే స్పెషల్ ఫండ్ ద్వారా 25 లక్షల రూపాయలు మంజూరు చేసినందున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి కి, నియోజకవర్గ హన్మంత్ రెడ్డి ని కలిసి వారిని శాలువతో సత్కరించడం జరిగింది. అతి తొందరలోనే ఈ యొక్క నిర్మాణ పనులు సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుడ్డు నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు 14 వ వార్డు అధ్యక్ష, దుడ్డు రాహుల్ మాజీ సర్పంచ్ బండ నరసింహ, కొమ్ము బిక్షపతి, బండ వెంకటయ్య, బైండ్ల ఈశ్వర్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులకు పాల్గొన్నారు.



## దొంగగా మారిన ఫిజియో థెరఫిస్టు

సికింద్రాబాద్, అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓ ఫిజియో థెరఫిస్టు తన వృత్తిని వదిలి తాళం వేసి ఉన్న ఇండ్లలను టార్గెట్ చేసి దొంగతనాలు చేయడం ప్రవృత్తిగా మార్చుకుని కటకటాల పాలైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ మేరకు మంగళవారం ఓయూలో ఏసిపి జగన్, ఇన్స్పెక్టర్ అప్పల్ నాయుడు వివరాలను వెల్లడించారు. వరంగల్ జిల్లాకు చెందిన ఎం. బాల ధీరజ్ (30) ఫిజియోథెరఫిస్టు ప్రస్తుతం నాచారం లోని కాకతీయ నగర్లో నివాసం ఉంటున్నాడు. గత నెల 27న రాత్రి తార్నాక స్ట్రీట్ నెంబర్ 1లో ఓ ఇంటి వారందరూ తమ కొడుకు, కోడలిని దింపడానికి శంషాబాద్ ఎయిర్పోర్టుకు వెళ్లారనీ, తిరిగి తెల్లవారుజామున ఇంటికి చేరుకోగా ఇంట్లో తన కొడుకు బెడ్రూం తెరిచి ఉండటాన్ని గమనించిన ఆ ఇంటి యజమాని అనుమానం వచ్చి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువా లాకర్ బాక్స్ క్రిందపడి ఉందనీ, ఇంకా వస్తువులన్ని చెల్లాచెదురుగా పడి ఉన్నాయనీ, ఇంట్లోని బంగారు అభరణాలు దొంగిలించ బడ్డాయనీ గుర్తించి వెంటనే బాదితుడు ఓయూ పోలీసులనీ ఆశ్రయించాడని, దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుని గుర్తించి ఈనెల 6న నిందితునని పట్టుకున్నామని, నిందితుని వద్ద నుండి దాదాపు 14.5 తులాల బంగారు ఆభరణాలను స్వాదీనం చేసుకుని నిండుతున్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన వంటి వాటిపై ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించారాని తెలిపారు..

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే రాష్ట్రా ముఖ్యమంత్రి దృఢ సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన బి ఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థి మాగంటి సునీత

జూబ్లీహిల్స్ 7 అక్టోబర్ (వాయిస్ టుడే): ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్ అన్న నగర్ లో గడపగడప వెళ్లి ప్రచారం నిర్వహించిన.. బి ఆర్ఎస్ పార్టీ మహిళా అభ్యర్థి మాగంటి సునీత.. ప్రజలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డు లు పంపిణి చేశారు.. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే పి వివేక్ ఆనంద్ గౌడ్.. పాల్గొని తెలంగాణ ప్రభుత్వం చేసిన పనుల గురించి వివరించారు..వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకి ఏమి చేయలేదని తెలిపారు.. ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఓటు వేయాలని కోరారు అన్నా నగర్ . బస్తి. అధ్యక్షుడు.. పి వసంత రావు వి నాగరాజు.. ఎమ్ లక్ష్మణ్..వి నర్సింహా రాజు....బి ఆర్ ఎస్ నాయకులు కృష్ణ మోహన్.. విజయ్ కుమార్.. బైక్ రమేష్..బాబు రావు..రియాజ్.. బాబు నాయక్.. దేవమని..మేరీ.. జయ..రజియా.. స్వాతి.. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో అధికారులతో కలిసి పర్యటించిన ఏనుగుల తిరుపతి



కంటోన్మెంట్: అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిజెపి సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి తో కలిసి మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ను కలిశారు. కాలనీలోని పలు సమస్యలపై చర్చించారు. కొత్తగా డ్రైనేజీ పైప్లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని మరియు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని ఈటల రాజేందర్ ను కాలనీవాసులు కోరారు. వెంటనే ఎంపీ అధికారులను ఆదేశించారు. ఎంపీ ఆదేశాల మేరకు ఈరోజు బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి ఈరోజు హనుమాన్ నగర్ లో వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి, మరియు జిహెచ్ఎంసి ఎలక్ట్రిసిటీ లైట్స్ వింగ్ డి ఈ స్వప్న అధికారుల తో కలిసి హనుమాన్ నగర్ కాలనీలో పర్యటించారు. అనంతరం. హరిజన బస్తి వడ్డెర బస్తీలో నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు 1 కోటి రూపాయలు, మరియు త్రాగు నీటి కొరకు 1 కోటి రూపాయలు వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి తో పర్యటించి ప్రపోజల్స్ మరియు ఎస్టిమేషన్ ను వేయించారు . వెంటనే ప్రపోసల్స్ ను పంపించి నిధులు మంజూరు అయ్యేవిధంగా చూస్తామని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏనుగుల తిరుపతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజు ముదిరాజ్, ఎగుర్ల మల్లేష్, ఖదీర్, నరసింహారాజు, శ్రీధర్, శిరీష, ఐలేష్,బాలరాజ్ రమేష్ గౌడ్, శంకర్,రవి కనకయ్య,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు



## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన చిరకాల అభిమాని విష్ణు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆయన చిరకాల అభిమాని సూర్య విష్ణు మంగళవారం కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం,సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో విష్ణు మర్యాద పూర్వకంగా కలిసి పండ్ల బుట్ట అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.



## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ పాతబస్తీ గౌలిపురాకు చెందిన పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు పవన్ రెడ్డి ఆధ్వర్యాన మణికంఠ మహా పాదయాత్ర బృందానికి చెందిన గురుస్వాములు గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ భక్తురాలు భారతమ్మ, పూజారి మల్లికార్జున్ తదితరులు ఎంపీ రవిచంద్రను మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. గౌలిపురా అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కేరళలోని శబరిమల వరకు తాము జరిపే మహా పాదయాత్రను ఈనెల 11వతేదీన ప్రారంభించవలసిందిగా వారు ఎంపీ రవిచంద్రను కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన స్వగ్రామం ఇనుగుర్తి వాసులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం,సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా మాజీ సర్పంచ్ జాటోత్ హరిచంద్, గుజ్జునూరి బాబూరావు,బేతమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న,పెండ్లి మహేందర్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## పువ్వాడ అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత మరియు కార్పొరేటర్లు

జూబ్లీహిల్స్ 7 అక్టోబర్( వాయిస్ టుడే) : రాష్ట్ర మాజీ రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్‌ను యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బుద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజలు జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ ను వారి నివాసంలో కలిశారు. జూబ్లీహిల్స్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా అఖండ మెజార్టీతో విజయం సాధించాలని పువ్వాడ ఆకాంక్షించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 8 అక్టోబరు 2025

# ట్రాన్స్ జెండర్‌ల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి: పి ఓ డబ్ల్యు సంధ్య

## ట్రాన్స్జెండర్‌లకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి....

## ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్‌ల యాక్టివిస్ట్ రచన ముద్రబోయిన....



సికింద్రాబాద్, అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాన్స్ జెండర్ ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, లింగమార్పిడి చేసుకోవడానికి అవసరమైన సహాయం ప్రభుత్వాలు అందించాలని సామాజికవేత్త పిఓడబ్ల్యు నాయకురాలు సంధ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రాన్స్ జెండర్లు, హిజ్రాల కు హక్కులు, బాధ్యతలపై ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ల యాక్టివేషన్ రచన ముద్రబోయిన ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సామాజికవేత్త పి ఓ డబ్ల్యు నాయకురాలు సంధ్య, కొండవీటి సత్య, సజయా, టీఎస్పీకే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, తెలంగాణ హిజ్రా ట్రాన్స్ జెండర్ ల అసోసియేషన్ అధ్యక్షురాలు మోనాలిసా లు హాజరై మాట్లాడారు. తెలంగాణలో హిజ్రాలు ట్రాన్స్ జెండర్లు 3 లక్షల మంది వరకు ఉన్నారని వారి సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ పీపుల్స్ రైట్స్ ను హ్యూమన్ రైట్స్ గా పరిగణించాలనీ కోరారు. ట్రాన్స్ జెండార్ లకు గృహ నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ఇవ్వాలన్నారు. విద్య వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి మన రాజ్యాంగం సమానమైన హక్కులను కల్పించిందని అన్నారు. ఆడ మగ మాత్రమే కాకుండా హిజ్రాలు ట్రాన్స్ జెండర్లకు సమానంగా వర్తింపజేయాలన్నారు. ట్రాన్స్ జెండార్లు, హిజ్రాలు అడుక్కోవడం దగ్గర గొంతు పెంచడం కాదు, హక్కుల విషయంలో గొంతు పెంచాలని, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, హింసను అంతం చేయాలని అవగాహన కల్పించారు. ట్రాన్స్ జెండాలను అడుక్కునేవారుగా, వ్యభిచారులుగా చూడకుండా మనుషుల్లా గుర్తించాలని కోరుతున్నామన్నారు. దేశంలో వీరిని అర్వనీయులు, తిరునంగీలు, జోగప్పలు, శివసత్తులు ఇలా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క లా పిలుస్తారని వీరందరికీ సమాన హక్కులు కల్పించాలని కోరారు. తెలంగాణలో ప్రత్యేక సర్వేలు చేసి హక్కులను గుర్తించి ఆర్థిక సాయం అందించాలని కోరారు. త్వరలో ట్రాన్స్ జెండర్ హిజ్రాల కల్చరల్ ఫెస్ట్ నవంబర్ చివర్లో నిర్వహించి తమ ప్రతిభ పాటవాలు సమాజానికి తెలియజేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్స్ గురువులు, ట్రాన్స్ జెండర్స్ నాయకురాలు సంఘమిత్ర, సోనీ,మనోరమ, ప్రియా, శిల్ప, ప్రేమమ్మ,శోభ, సమీరా, యాస్మిన్, సోనారథోడ్, శ్రావణి సమంత, చిట్టి,నందన తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఏసీపి జగన్

### నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందించిన ఎసిపి

సికింద్రాబాద్ అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల ఎన్నికైన నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఎసిపి జగన్ అభినందించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు నరసింహ రాజు నేతృతంలో క్లబ్ అధ్యక్షులు గణేష్ కార్యదర్శులు కిరణ్ సమక్షంలో క్లబ్బు సభ్యులు ఏసీపి కార్యాలయంలో ఏసీపి జగన్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్లబ్బు సభ్యులను ఏసీపి జగన్ శాలువతో సత్కరించి అభినందించి మాట్లాడారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రజా సమస్యలపై దృష్టి చారించి ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. హక్కులు చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. చట్టాలు తెలిసినప్పుడే ప్రశ్నించగలుగుతారని అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వం గౌడ్, రాజు, పనింద్ర చారి, జాఫర్, విజయ్, తిరుమలరెడ్డి, వెంకట్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ప్రొఫెసర్ల ప్రమోషన్లను రీ షెడ్యూల్ చేయాలి

### పలువురు అధ్యాపకులు

సికింద్రాబాద్ అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన అధ్యాపకుల ప్రమోషన్లలో దాదాపు 46 మంది అధ్యాపకులకు అన్యాయం జరిగిందని పలువురు అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మందకృష్ణ మాదిగను కలిసి తమకు జరిగిన అన్యాయంపై చర్చించారు. చేస్తున్న పోరాటానికి అండగా ఉండాలని మంద కృష్ణమాదిగ నీ కోరారు. ఈ విషయంపై యునివర్సిటీ వైస్ ఛాన్సర్ స్పందించి అధ్యాపకులందరికీ తగిన న్యాయం చేయాలని కోరారు. కృష్ణమాదిగ ను కలిసిన వారిలో అధ్యాపకులు రోజా రాణి, నతనియల్, అపర్ణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అధ్యక్షుడు గణేష్‌ను సన్మానించిన మంద కృష్ణ మాదిగ

సికింద్రాబాద్ అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల ఎన్నికైన నాచారం, ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడు గణేష్ ను ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఓయూ క్యాంపస్ కు వచ్చిన మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓయూ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు గణేష్ ను కృష్ణ మాదిగ శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కృష్ణ మాదిగ సూచించారు. చట్టాలు తెలిసినప్పుడే ప్రశ్నించగలుగుతారని అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వం గౌడ్, కిరణ్, రాజు, పనింద్ర చారి, జాఫర్, విజయ్, తిరుమలరెడ్డి, వెంకట్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జస్టిస్ గవాయి పై దాడిని ఖండించిన ఓయూ ప్రొఫెసర్లు.

### నల్ల రిబ్బన్స్ ధరించి నిరసన

సికింద్రాబాద్, అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): జస్టిస్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేస్తూ నల్ల రిబ్బన్లు ధరించి ఆర్ట్స్ కాలేజ్ లో ప్రొఫెసర్ల నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు జస్టిస్ గవాయిపై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేసినట్టే అని ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పరిస్థితులు సమ్యమనం కోల్పోతున్నట్లు కనిపిస్తున్నాయనీ అన్నారు. మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో ఇందిరా గాంధీ ప్రధాని పదవి పోవడానికి కూడా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందనీ, అలాంటి సమయంలో అయినా ఇలాంటి ఘటనలు జరగలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కాసిం, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. కొండా నాగేశ్వర్, ఆచార్యులు ప్రొ. తలత్ సుల్తానా, ప్రొ. లావణ్య, ప్రొ. డైసీ, ప్రొ. మాయాదేవి, ప్రొ. విజయ, డాక్టర్ వంశీధర్, ప్రొ. చల్లమల్ల, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఓయూ ప్రాంతంలో యువకుడి మృతదేహం

సికింద్రాబాద్ అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓయూ ప్రాంతంలో ఓ యువకుడు (20) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హబ్సిగూడ పి అండ్ టి కాలనీ వెనుక వైపు గల ఓయూ పరిధిలోని చెరువు ప్రాంతంలో మంగళవారం యువకుడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు హబ్సిగూడ పి అండ్ టి కాలనీకి చెందిన ఎండి ఖాదర్ ఖాజా గా గుర్తించామన్నారు. ఖాదర్ పుట్టుకతో చెవిటి, మూగవాడనీ, ఈ నెల 4వ తేదీన కనిపించకుండా పోయాడని మిస్సింగ్ కేసు నమోదు అయిందన్నారు. చెరువు వద్ద యువకులు మృతదేహం గుర్తించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలుపుతామని చెప్పారు.

## కేటీఆర్‌ను కలిసిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత



సికింద్రాబాద్, అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని మంగళవారం మెట్టుగూడ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నందినగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపకను అందచేసి దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి గా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె వెల్లడించారు.




## జస్టిస్ గవాయిపై దాడిపై దళిత బహుజన ప్రజా సంఘాల నిరసన....

సికింద్రాబాద్, అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై సనాతన వాదుల దాడిని నిరసిస్తూ మంగళవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత బహుజన ఫ్రంట్, అంబేద్కర్ విద్యార్థి అసోసియేషన్ అధ్వర్యంలో ప్రజా సంఘాలు నిరసన చేపట్టాయి. ఈ ధర్నాకు సంఘిబావం ప్రకటించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఈ దాడి కేవలం జస్టిస్ గవాయి పైనే కాదు యావత్తూ దేశం మీద జరిగిన దాడిగా బావిస్తున్నామన్నారు. జస్టిస్ పై దాడి చేసిన నిందితుడి పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఈ ధర్నాలో గద్దర్ పౌండెషన్ కార్యదర్శి సూర్యం,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,అంబేద్కర్ విద్యా ర్థి సంఘం నాయకులు న్యాయవాది ఎద్దు దివాకర్, బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసొల్ లక్ష్మణ్, ఉస్మానియా యూనివర్శిటీ నాయకులు సైదులు,వేదాంత మౌర్య,వివిధ సంఘాల నాయకులు వీరా స్వామి,రాజగొపాల్, ముప్పారం ప్రకాశ్ ,మీరా సంఘమిత్ర, పులి కల్పన,దీప్తి,రియాజ్,రవితేజ, గజ్జెల సాయిలు,రాజలింగం, ప్రసాద్ ,శారద,పల్లవి ,యాదమ్మ,నవిన్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని, మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ు ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. "కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు ు దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ రమేష్, ఏ. ఓ పద్మ,జిల్లా పోలీసు అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





## మహిళా కోర్టు ఉద్యోగిపై దాడి..

### నిందితులపై కేసు నమోదు

హైదరాబాద్ బీ అక్టోబర్ 7(వాయిస్ టుడే): నగరంలో ఒకటవ అదనపు మహిళాకోర్టు న్యాయమూర్తి ఆదేశాల మేరకు విధి నిర్వహణలో భాగంగా ఎఫ్సీఓపీ నం 1199/2025 లో ప్రతివాదికి నోటీసులు అందజేయడానికి యాకుత్పురా ఇరబ్ నగర్ లోని ఫమీద బేగం ఇంటికి కోర్టు ఉద్యోగి జి కిరణ్ కుమార్ 6 అక్టోబర్ సోమవారం ఉదయం వెళ్ళాడు. అతను తలుపు తట్టగా లోపల నుండి ఓ మహిళ మాట్లాడింది, ఫమీద బేగంకు నోటీసు అందజేయాలని తెలుపగా నోటీసు తీసుకోవడానికి ఆమె నిరాకరించింది. దీంతో కోర్టు ఉద్యోగి కిరణ్ కుమార్ ఇంటి గోడకు నోటీసును అంటించడానికి ప్రయత్నించగా అకస్మాత్తుగా ఇంటిలో నుండి కుటుంబ సభ్యులు బయటికి వచ్చి కిరణ్ కుమార్ ను అసభ్య పదజాలంతో దూషించారు. అతని గుర్తింపు కార్డుని చూపించమని అడిగారు. అతను ఐడి కార్డ్ ఇవ్వగా తమ మొబైల్ ఫోన్ లో వాళ్ల ఫోటో తీసుకున్నారు. అందులో నుండి ఒక వ్యక్తి తను పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగినని కిరణ్ కుమార్ మెడపై రెండుసార్లు చేతితో కొట్టి తీవ్రంగా బెదిరించాడు. కిరణ్ కుమార్ ఈ సంఘటనను వీడియో తీయడానికి ప్రయత్నించగా అతని చేతిలోని మొబైల్ ఫోన్ ను ఆ వ్యక్తి బలవంతంగా లాక్కున్నాడు. ఇంతలో చుట్టుపక్కల వాళ్ళు కూడా వచ్చి కిరణ్ కుమార్ పై దాడికి చేయడానికి ప్రయత్నించి తీవ్రంగా బెదిరించారు. తరువాత ఆ ప్రాంతంలోని ఓ పెద్దమనిషి వచ్చి కిరణ్ కుమార్ కు సెల్ ఫోన్ ను ఇచ్చాడు. రైన్ బజార్ పోలీస్ స్టేషన్ లో కిరణ్ కుమార్ తనపై దాడి చేసిన ఫమీద బేగం కుటుంబ సభ్యులు, పోలీస్ అని చెప్పిన వ్యక్తి, పొరుగువారు విధి నిర్వహణలో ఉన్న తనపై దాడి చేసి దూషించినందున చట్ట ప్రకారం వారి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఫమీద బేగం కుటుంబ సభ్యులపై సెక్షన్ 132 115(2), 351(2), %తీ/ఓ% 3(5) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# ఏరియాలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 7 : కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయము నందు మంగళవారము నాడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు.ముందుగా శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సి%డ%ఎండి ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ఆదేశాల ప్రకారం మన సింగరేణి వ్యాప్తముగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషకరం అని ప్రతీ సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటాం అని అన్నారు. త్రేతాయుగంలో నివసించిన మహర్షి వాల్మీకి నారదుని నుండి రాముడి కథను నేర్చుకున్నాడని అతని మార్గదర్శకత్వంలో, అతను రామాయణ ఇతిహాసం రాశాడని అన్నారు. శ్రీరాముడి జీవిత చరిత్రను రామయణముగా మహా కావ్య రచన గావించిన ఋషి గా, సంస్కృత సాహిత్యములో పేరెన్నిక గల కవి అని , ఈయనను సంస్కృత సాహిత్యానికి ఆది కవిగా కూడా పిలుస్తారు అని, శ్లోకం అనే ప్రక్రియను వీరే కనుగొన్నారు అని, శ్రీరాముడు వంటి మహా పురుషుని జీవిత చరిత్రను మనవాళికి అందించిన మహాను బావుడిగా కొనియాడరు. రామాయణం యొక్క ముఖ్య ఉద్దేశం కుటుంబాలు సఖ్యత, సామరస్యంతో ఒక్కరినీ ఒక్కరూ గౌరవించుకుంటూ ఐక్యమత్యంతో జీవించాలని, తండ్రిని గౌరవించిన్న కొడుకుగా రాముడు, అన్న కోసం వనవాసం వచ్చిన తమ్ముడుగా లక్ష్మణుడు ఇలా ప్రతి ఒక్కరూ రామాయణంలో పెద్దవారిని గౌరవించుకుంటూ జీవించారని ఇదే స్ఫూర్తితో మనమందరం కూడా వారి వారి తల్లిదండ్రులను, సహోదరులను సహోదరీమణులను గౌరవించుకుంటూ ఉమ్మడి కుటుంబాలుగా జీవించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 156.50 లక్షల టన్నులు, ఏప్రిల్.2025 నుండి ఈరోజుకు 71.64 లక్షల టన్నులను ఉత్పత్తి చేయవలసి ఉండగా 72.43 లక్షల టన్నులను ఉత్పత్తి చేసి 79 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ముందంజలో ఉన్నామని ఈ ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు సహకరించిన ఉద్యోగులకు అధికారులకు అలాగే యూనియన్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఏఐటియూసి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐఈ) ఎన్. యోహన్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంధి ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నాలుగు నెలల పాత పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని వినతి పత్రం

### గురుకులాల కాంట్రాక్టర్ల అసోసియేషన్

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ గురుకులాల కాంట్రాక్టర్ల అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బూర యాదగిరి. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, బీసీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ వెల్ఫేర్, గురుకుల హాస్టల్ లో క్యాటరింగ్, కూరగాయలు, పండ్లు, చికెన్, మటన్, గుడ్ల సరఫరా చేస్తున్నప్పటికీ, ప్రస్తుత మార్కెట్లో వస్తువులు పెరిగినందున అప్పుడున్న ధరలకు సరఫరా చేయడం ఆర్థికంగా నష్టపోతున్నాము. మాకు ఒక రూపాయి కూడా మిగలడం లేదు. కొత్త టెండర్ లో ప్రస్తుతమున్న ధరలకు అనుగుణంగా మాకు న్యాయం చేయాలని, గ్యాస్ రేట్లు, వర్క్ ల రేట్లు అధికంగా పెరిగినందున మేము చాలా నష్టపోతున్నాము. కావున మా యందు దయతలిచి కంసాల మల్లేశం, బాల్ రెడ్డి, రాజేశం, జేఎస్ రాజు తదితరులు విన్నవించారు.

## ఆటో డ్రైవర్ల ప్రాణాలు తీస్తున్న ఉచిత బస్సు పథకం: బిఆర్ఎస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో తీసుకున్న అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డ ఆటో డ్రైవర్ నాంపల్లి సతీష్, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటోలు నడవడం లేదు. జీవనోపాధి కి చాలా ఇబ్బందిగా ఉన్నది. ప్రభుత్వం ఇస్తాయన్న ఆసరా డబ్బులు కూడా ఇవ్వడం లేదు. కనీసం రోజు 300 కూడా రావడం లేదని, గతంలో రోజుకు 1000 నుండి 1500 వరకు సంపాదించే వాళ్ళమని వాపోతున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని పలువురు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.



## భారత ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నిరసన

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 7: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ విజ్ఞప్తి మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పర్మిషన్ ఇవ్వగా, మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దికొండ రవికుమార్ ట్రెజరర్ లగడపాటి సురేష్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వాసం రమేష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్ ,వైస్ ప్రెసిడెంట్ లు మీనా కుమారి, ప్రమీల, ఇ.కృష్ణకుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు హెచ్. సత్యనారాయణ, బి .మారీశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏం స్వామినాథం, లేడీ రిప్రజెంటిటివ్ ఏం.యాద రమణ స్పోర్ట్స్ సెక్రటరీ సిద్ధార్థ శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.



## ముస్తాబాద్‌లో ఘనంగా రథోత్సవ కార్యక్రమం

వాయిస్ టుడే:రాజన్న సిరిసిల్ల జిల్లాబీఅక్టోబర్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ పట్టణం లో బ్రహ్మోత్సవాల లో భాగంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ గంగా సహిత శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్ల రథోత్సవ శోభయాత్ర డప్పుచప్పుళ్ళతో, మేలతాళాలతో అంగరంగ వైభవంగా, కన్నులపండుగగా ప్రారంభమైనది. దేవ దేవుళ్ళు మహా రథం పై ఊరేగింపు నిర్వహించారు.ముస్తా బాద్ మండలంలోని పోతు గల్, మోహిని కుంట, మద్ది కుంట, గూడెం, ఆవునూర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు.

## సిరిసిల్లలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి మహారథోత్సవం



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లా బీఅక్టోబర్ 7: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా రథోత్సవం, అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వామివారిని దర్శించుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి రథంపై పుర వీధుల్లో విహరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే స్వామివారిని దర్శించుకున్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, బిఆర్ఎస్ కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.



## కొమరం భీంకు ఘనంగా నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 7: మంగళవారం కొత్తగూడెం జిల్లా కేంద్రం లో కొమరం భీం 85 వ వర్ధంతి సంఘర్భంగా కొమరం భీం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆదివాసీ నాయకులు అంతరం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం నిజాం నిరంకుశ పాలన పై వీరోచిత పోరాటం చేసి ఆదివాసీ గూడెలను ఏకం చేసి న కొమరం భీం అని ఆయన ఆశయం కోసం ఆదివాసులు అందరూ ఉద్యమించాలని , ఈ రోజు వారి పోరాటం వలనే ఆదివాసీలకు హక్కులు చట్టాలను వచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.భీమ్ వర్ధంతి ,జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా , మండల కేంద్రాలలో అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ను అధికారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు దారబోయిన రమేష్, ఈసల సురేష్ ఏఎస్పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బాడిస మోహన్ రావు తుడుందెబ్బ (తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి),వట్టం కార్తీక్ జిల్లా (ఉపఅధ్యక్షులు ), పాయం లక్ష్మినర్సు (కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు), కురుసం లక్ష్మి నర్సు,( తుడుందెబ్బ లక్ష్మీదేవి మండల నాయకులు,) కోరెం కృష్ణ ( చుంచుపల్లి మండల అధ్యక్షులు) కురుసకుమార తదితరులు పాల్గొన్నారు



## మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో సిఎస్ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 7 : మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.00 గంటల నుండి 01.30 గంటల వరకు బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్ కోల్ ఇండియా పరిధిలోని అన్నీ బొగ్గు సంస్థల వాణిజ్య బొగ్గు మైనింగ్ కంపెనీల ప్రతినిధులతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ఆర్ విది విధానాలపై సమీక్షను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు సింగరేణి సంస్థ తరపున సింగరేణి భవన్ నుండి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ హాజరైనారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బొగ్గు రంగంలో సిఎస్ఆర్ దాని పాలసీ ఫ్రేమ్ వర్క్ పై అన్నీ బొగ్గు సంస్థల ప్రతినిధులతో సమీక్షను నిర్వహించారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ నందు సింగరేణి భవన్ నుండి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, సింగరేణి ప్రధాన కార్యాలయము నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %డ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డివై.పిఎం బి.గట్టు స్వామి, సీనియర్ పిఓ గౌస్ పాషా, సీనియర్ అసిస్టంట్ రవి కిశోర్ పాల్గొన్నారు.

# హుస్నాబాద్ గురుకుల పాఠశాల విద్యార్థి అనుమానాస్పద మృతి

## అనుమానం వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు





వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని జిల్లెల గడ్డ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సనాధుల వివేక్ (13) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది మృతుడు సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ కుమారుడు సత్యనారాయణ నంగునూరులోని వ్యవసాయ మార్కెట్లో చిన్న ఉద్యోగం చేసుకుంటున్నా తనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కాగా అయితే తన కుమారుడు వివేక్ ని జిల్లాల గడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో 5వ తరగతి నుంచి చదువుపిస్తున్నాడు ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్నాడుఅయితే దసరా సెలవులు అనంతరం సత్యనారాయణ తన కుమారుని సోమవారం రోజు హాస్టల్లో దింపి వెళ్లిపోయాడు మంగళవారం ఉదయం వివేక్ బ్రేక్ఫాస్ట్ అనంతరం సెకండ్ ఫ్లోర్ లో ఆడుకుంటుండగా నైలాన్ దారం మెడకు చుట్టుకొని వివేక్ చనిపోయాడని ఉపాధ్యాయులు చెప్తున్నారు. అయితే సుమారు 11 గంటల ప్రాంతంలో సంఘటన జరిగిన వెంటనే ఉపాధ్యాయులు వివేకను ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది అప్పటికే వివేక్ మృతి చెందాడని డాక్టర్లు గుర్తించడం జరిగింది అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వెంటనే వారు వివేక్ తల్లిదండ్రులకు సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడం జరిగింది. అయితే తల్లిదండ్రులు తన కుమారుడు వివేక్ ది హత్య అని మాకు అనుమానం ఉందని అనుమానం వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయులపై మరియు విద్యార్థులపై అనుమానం ఉందని పోలీస్ వారికి వివరించడం జరిగింది తదుపరి పోలీస్ వారు హాస్టల్ సందర్శించి మృతి కిగల కారణాలను మరియు అక్కడున్న పరిస్థితులను అవగాహన చేసుకుని కేసును విచారణ చేస్తామని ఒకవేళ ఏదైనా జరిగితే కచ్చితంగా వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అయితే మృతుని బంధువులు హాస్టల్ ముందు తమ కుమారునికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు ధర్నా రాస్తారోకో ఒక చేపట్టారు దాదాపు గంట సేపు రోడ్డు దిగ్బంధనం చేశారు దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి దీని కారణమైన వారిపై ఖచ్చితంగా విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని పోలీసు వారు మృతిని తల్లిదండ్రులకు బంధువులకు హామీ ఇవ్వడం జరిగింది మృతికి గల కారణాలు తెలియకపోవడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు వివేక్ మృతి పట్ల తల్లిదండ్రులు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు స్థానికులు ఈ సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ దోషులైన వారిపై కఠిన శిక్ష విధించాలని మరియు ప్రభుత్వం ఆధ్వర్యంలో కమిటీ నియమించి మృతునికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## నరసయ్య ఆశయాలు సాధించాలి

హుజూర్ నగర్ అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి) సిపిఎం సీనియర్ నాయకులు, హుజూర్ నగర్ మాజీ ఎంపిటిసి పాశం నరసయ్య ఆశయాలను సాధించాలని పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నరసయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని,భీమిరెడ్డి నరసింహారెడ్డి, అరిబండి లక్ష్మీనారాయణ, మేదరమట్ల సీతారామయ్య, కే.నారాయణ వంటి అనేకమంది నాయకత్వంలో పని చేశాడని గుర్తు చేశారు.అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన ఘనత నర్సయ్యదన్నారు.నేడు దేశంలో మనువాదం,మతోన్మాదం పెచ్చరిల్లి పోతున్న ఈసందర్భంలో యువత మతోన్మాదానికి,మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.నరసయ్య ఆశయాలు సాధించాలంటే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజాప్రతిని స్థానాలు దక్కించుకోవాలన్నారు. అప్పుడే ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వ ట్టెపు సైదులు,మండల కార్యదర్శి పోసిన బోయిన హుస్సేన్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను,జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశంవెంకటనారాయణ, పార్టీ మండల కమిటీ సభ్యులు,ఐ లు నాయకులు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,పట్టణ కమిటీ సభ్యులు,రేపాకల వీరస్వామి పాశం వీరబాబు,పంగ వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## సీజేఐపై దాడికి నిరసనగా విధులు బాయ్ కాట్

చేవెళ్ల...అక్టోబర్ 7(వాయిస్ టుడే) భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడి చేయడమంటే రాజ్యాంగంపై దాడి చేయడమేనని చేవెళ్ల కోర్టు న్యాయవాదులు ఆరోపించారు. మంగళవారం చేవెళ్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ముకురమ్ నర్సిములు ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి సందర్భంలోనూ సహించబోమని హెచ్చరించారు. సనాతన ధర్మం ముసుగులో రాజ్యాంగాన్ని అవమానించేలా.. దేశ అత్యున్నత పదవుల్లో ఒకరైన సీజేఐపై షూతో దాడికి యత్నించడం దారుణమని మండిపడ్డారు. నిందితుడు న్యాయవాది రాకేష్ కిషోర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను కాపాడటానికి ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.కోర్ట్ బహిష్కరణలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఈ రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ పి మల్లేష్, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం,ఈశ్వరయ్య, సీహెచ్ రవీందర్, ఎం శివరాజ్, ప్రదీప్ రెడ్డి,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కే కుమార్, న్యాయవాదులు బిర్ల వెంకటేశం,యాది రెడ్డి, ఎన్ చంద్ర శేఖర్,సురేష్, నాగి రెడ్డి, జైపాల్, తాజుద్దీన్, గౌతం రెడ్డి, రోజా రెడ్డి, విటలయ్య,రాజశేఖర్, రవీందర్, భూపాల్, గోపాల్ గౌడ్,శ్రీనివాస్,సుదర్శన్,ఆనంద్, మహేష్, సతీష్, లోకేశ్వరి, స్వప్న,ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.




## శంకర్ పల్లి రేవతి హైస్కూల్‌లో ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల...అక్టోబర్ 7(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి డా. మాధురి ఆదిత్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సుమారు 1200 మంది విద్యార్థులకు వారం రోజుల వరకు ఉచిత సేవలను అందిస్తామని డా. మాధురి చెప్పారు. ప్రతిరోజు సుమారు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రానున్న రోజులలో మరిన్ని ఉచిత సేవలను పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది ఉన్నారు.



## సాగర్ డ్యాం 22 గేట్ల ద్వారా నీటి విడుదల

### మళ్లీ సాగర్ కు పెరిగిన వరద ప్రవాహం

నాగార్జునసాగర్ అక్టోబర్ 7 వాయిస్ టుడే ప్రతినిధి : నాగార్జునసాగర్ డ్యాంకు ఉన్న శ్రీశైలం జలాశయం నుండి వరద ప్రవాహం పెరగడంతో మంగళవారం నాగార్జునసాగర్ డ్యాం 22 గేట్లను ఎత్తి నీటి దిగకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశ పూర్తి నీటిమట్టం 590 అడుగులు గాక ప్రస్తుత నీటిమట్టం 589.70 అడుగులు టీఎంసీలలో 311.1480 కి సమానం నాగార్జునసాగర్ జలాశయం నుండి కుడికాలు ద్వారా పదివేల 40 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 8,022 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,86 క్యూసెక్కులు సాగర్ డ్యాం 22 గేట్లు ఎత్తి 1,77,528 క్యూసెక్కులు నీటి విడుదల జరుగుతుంది నాగార్జునసాగర్ జలాశయం కు ఎగువనఉన్న శ్రీశైలం జలాశయం నుండి2,29,666 క్యూసెక్కులవస్తుంది.

# 'పొన్నం' బహిరంగ క్షమాపణ చెప్పాలి

- పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- తీవ్రంగా నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం నాడు దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇంజం వెంకట్ స్వామి మాట్లాడుతూ వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూ లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బేశరధిగా బహిరంగక్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూమంత్రి అడ్లూరి లక్ష్మణ్ చాలా సున్నితమైన, విశాలమైన మనస్తత్వం కలిగినవాడని అన్నారు. వివాదాలకు తావు లేకుండా అందరితో కలుపుగోలుగా మాట్లాడతాడని తెలిపారు. అలాంటి మచ్చలేని నాయకుడిని పరుష పదజాలంతో దూషించడం పొన్నం ప్రభాకర్ దుడుకు స్వభావానికి తార్కానమని అన్నారు. పొన్నం ప్రభాకర్ వెంటనే భేషరతుగా లక్ష్మణ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని ఇంజం వెంకటస్వామి హెచ్చరించారు.

ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు కొలుగూరి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఎనగందుల లక్ష్మీనారాయణ మాదిగ సీనియర్ నాయకులు మారపెల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, వికలాంగుల హక్కుల పోరాట సమితి భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కుమారస్వామి, కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి ఖాతా మల్లయ్య నాయకులు జిల్లాల రమేష్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంపత్ ఎమ్మెస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్, కోహెడ మండల కోఆర్డినేటర్ లింగంపల్లి సత్తయ్య, కో కన్వీనర్ మార్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి: కేటీఆర్ డిమాండ్

### ఆటో డ్రైవర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందన్న కేటీఆర్

వాయిస్ టుడే:రాజన్న సిరిసిల్ల జిల్లా:అక్టోబర్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు బీమా సౌకర్యంతో పాటు, ఏడాదికి ?12,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని అనేక హామీలు ఇచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. అయితే, ఆరు నెలలు గడిచినా ఒక్క ఆటో డ్రైవర్‌కు కూడా ఆర్థిక సాయం చేయలేదని విమర్శించారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇక్కడ మాత్రం ఒక్కరికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం చేయలేకపోవడం దారుణమన్నారు. డ్రైవర్లకు ఇప్పటికే 24 నెలల బకాయి (ఒక్కో డ్రైవర్‌కు సుమారు ?24,000 చొప్పున) బాకీ పడిందని ఆయన వెల్లడించారు. ఆటో నడవక, కుటుంబ పోషణ భారమై మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఆటో డ్రైవర్ నాంపల్లి సతీశ్ (అడవిపదిర గ్రామ నివాసి)ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుని, ప్రస్తుతం ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సతీశ్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్, ఆయన కుటుంబానికి ?25,000 ఆర్థిక సహాయాన్ని వ్యక్తిగతంగా అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తీవ్రంగా విమర్శించారు.

## ఆజాద్ ముస్లిం కమిటీ విజయవాడ సెంట్రల్ యూత్ అధ్యక్షుడిగా మొహమ్మద్ సూరజ్ భాష



విజయవాడ రూరల్, వాయిస్ టుడే, అక్టోబర్ 7: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్‌లో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన సూరజ్ భాష ,రఫీ , ముఖిత్ లతో కలసి మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వారికి వివరించడం జరిగింది. కమిటీ ద్వారా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని మీరు చేసే ఈ సేవా కార్యక్రమాలలో మేము కూడా భాగస్వాములు అవుతామని కమిటీలో జాయిన్ అవ్వడం జరిగింది జాయిన్ అయినవారికి ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు వారికి కమిటీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది అనంతరం సేవా భావం కలిగిన ఈ ముగ్గురు వ్యక్తులను ఆజాద్ ముస్లిం కమిటీ విజయవాడ సెంట్రల్ యూత్ అధ్యక్షుడిగా మొహమ్మద్ సూరజ్ భాష, సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ రఫీ, సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ ముఖిత్ లను నియమిస్తూ నియామక పత్రాలు ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు అందజేశారు.

ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ సేవా భావం కలిగిన మంచి వ్యక్తులు మా కమిటీలో జాయిన్ అవి బాధ్యతలు తీసుకున్న మహమ్మద్ సూరజ్ భాష , మహమ్మద్ రఫీ, అబ్దుల్ ముఖిత్ లకు శుభాకాంక్షలు తెలిపారు వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో యూత్ కమిటీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని వారిని కోరారు ఒక్కొక్క నియోజకవర్గం ఒక్కొక్క నెల సేవా కార్యక్రమంలో భాగంగా 47వ నెల సేవా కార్యక్రమం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల రాష్ట్ర కార్యాలయంలో శనివారం అనగా 11/10/2025 ఉదయం 10 గంటలకు సేవా కార్యక్రమం చేయటం జరుగుతుందని తెలిపారు సేవా భావం కలిగిన మైనార్టీ పెద్దలు సోదరీమణులు యువత అందరూ కూడా ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీలో జాయిన్ అవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బేగ్ ఇతర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపైచేసిన దాడి ప్రజాస్వామ్యంపై దాడి

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 8 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాలు మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై మతవాద న్యాయవాది రాకేష్ కిషోర్ తన కాలి బూటుతో చేసిన దాడిపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఒక వ్యాజ్యం నడుస్తుండగా నిండు కోర్టులోమానవీయ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపైకి తన కాలి బూటు విసరడం అనేది భారత రాజ్యాంగానికి తీరని మచ్చ అని ఇది ప్రపంచ దేశాల ముందు భారతదేశానికి తలవ%శీ%పులు తెచ్చిన సంఘటనగా పేర్కొన్నారు. ఇది మతవాదులు చేసిన దుర్మార్గమైన కుట్ర అని, అణగారిన వర్గానికి సంబంధించిన వ్యక్తి ప్రధాన న్యాయమూర్తి కావడం జీర్ణించుకోలేక చేసిన దాడి దుర్మార్గమైన చర్యగా దీనిని ప్రజలందరూ గమనించాలని మతవాదులను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఓయూ జేఏసీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్ మాట్లాడుతూభారత దేశ చరిత్రలో నిన్నటి రోజు.. చీకటి రోజు అని సనాతన ధర్మం అనేది ఊహాజనితమైనదని యువకులు ప్రజలు వాస్తవిక వాదం వైపు నడవాలని చట్టాలను గౌరవించలేని వాడు భారత న్యాయ స్థానం ను గౌరవించడు అని అటువంటి వారికి కఠినమైన శిక్ష విధించాలని అన్నారు. బిసి ఐక్యవేదిక



రాష్ట్ర కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్, మాట్లాడుతూ భారత న్యాయమూర్తి పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా పేర్కొన్నారు అదేవిధంగా భారతదేశంలో మతవాదులు బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రపన్ని మత కల్లోలాలు సృష్టించడానికి చేసిన చర్యని ప్రజలందరూ గమనించి మతవాదులను మన దేశం నుండి తరిమికొట్టాలని రాబోయే ఎన్నికలలో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు.

ఇంకా ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, పచ్చిమట్ల రాధ, మడప యాదవ రెడ్డి,జక్కుల రమేష్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, బైకని వెంకటేష్,పత్తిపాక త్రిమూర్తి,బుర్ర రమేష్, గట్టు రాములు, చింతల యాదగిరి,తిరుపతి గౌడ్,బందారం శ్రీనివాస్, బండి కుమార్, గుడాల నాగయ్య, ప్రజాసంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహానికి వెండి కిరీటం, మకర తోరణం విరాళం

## ఐఎన్టీయూసి పెద్దపెల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నీరటి శంకర్



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-07 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువగల వెండి కిరీటం, పంచలోహాలతో తయారుచేసిన మకర తోరణం అందజేసిన, పెద్దపెల్లి జిల్లా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు, నీరటి శంకర్, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరమశివుడు, అభయాంజనేయ స్వామి ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కష్టాలు తొలగి రైతులు అభివృద్ధి బాటలో నడవాలని కోరారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తే, ఎంతటి అసాధ్యమైన పని అయినప్పటికీ, సుసాధ్యం అవుతుందన్నారు.అలాగే దేవాలయాలకు సహాయం చేసేటప్పుడు కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులందరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, శంభులింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్లు కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ చొప్పరి సుమన్,మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఉస్తేం రవి, పురం ప్రేమ్ చందర్ రావు, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మేకల రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి, మహేందర్, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ ,పురం రమణ,బిజెపి నాయకులు వేగోళం శ్రీనివాస్ పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, తిరుపతి రెడ్డి, వలస నీలయ్య, ఆగంఢ్ల శంకర్,నాగమల్ల ప్రశాంత్, చొప్పరి రాజు, పూసాల అంజయ్య, వేగోళం మధుకర్, పూసాల రాజ్ కుమార్ నీరటి శంకర్ కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి నీరటి శంకర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 7 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, స్వామి వారి దర్శనం చేసుకున్నారు. వారు మాట్లాడుతూ సుమారు 600 సంవత్సరాల చరిత్ర గల రథం, తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద రథం, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారు జిల్లాలోని ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉండేలా, చూడాలని స్వామివారిని కోరుకున్నానని, భక్తులు పెద్ద సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చారని, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలందరికీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, టౌన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.



## జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించిన రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 7 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై కోర్టు హాల్లో అమానుషంగా ప్రవర్తించి, దాడి జరిగిన ఘటన ను తీవ్రంగా ఖండిస్తూ, రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, జస్టిస్ పై జరిగిన దాడి యావత్ భారతావానిపైన, భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం తీర్మానించి, ఇటువంటి దాడులు పునారావృతం కాకుండా, అట్టి న్యాయవాది పై చట్టరీత్య చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మహేష్ గౌడ్, అంజయ్య, రమాకాంత్, వెంకట్, రమేష్, రాజు, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.



## వీధి వ్యాపారులకు స్కానర్లు పంపిణీ

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-07 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అందజేశారు.మంగళవారం బల్దియా కార్యాలయంలో లోక కళ్యాణ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందటంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ మనీ పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవనజ్యోతి బీమా , ప్రమాద బీమా,డిజిటల్ లావా దేవి లు వినియోగించుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్ ,ఎస్ . క్రాంతి కుమార్ , మెప్మా సి.ఓ స్వరూప ,ఆర్ పి లు పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్ ,మౌనిక , తిరుపతి, స్ట్రీట్ వెండర్స్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## సిజేఐపై దాడిని తీవ్రంగా ఖండించిన న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-07 వాయిస్ టుడే: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దుశ్చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడం హేయమైన చర్య అని,ఇలాంటి ఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఇటీవలి కాలంలో న్యాయవాదులపై కూడా దాడులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావు, ఓడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివ కృష్ణ, బొబ్బిలి శ్యామ్, యుగంధర్, స్నేహ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 07 వాయిస్ టుడే: సుల్తానాబాద్,మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ద్వారా సమాజానికి నైతిక విలువలను పరిచయం చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



## తంగళ్ళపల్లిలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణంబీ

వాయిస్ టుడే బీరాజన్న సిరిసిల్ల జిల్లా బీఅక్టోబర్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి లోని మార్కండేయ దేవస్థానం పురోహితులు శాస్త్రబద్ధంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణం మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు. గజ బింకర్ రాజన్న, రాపల్లి ఆనందం, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయనీయం

తొర్రూరు, అక్టోబర్ 7 వాయిస్ టుడే : దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై, రాకేష్ కిషోర్ అనే ఒక మతోన్మాద న్యాయవాది నిండు కోర్టులో బూటు విసరడం అత్యంత హేయనీయమైన, దారుణ సంఘటన అని దీనిని యావత్ భారత ప్రజలు ఖండించి రాజ్యాంగ విలువలను రక్షించుకోవాలని పిలుపునిస్తూ మంగళవారం తొర్రూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ తమ విధులను బహిష్కరించి, కోర్టు నుండి టీచర్స్ కాలనీ వరకు మళ్ళీ కోర్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సదరు సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి - భారత రాజ్యాంగంపై దాడిగా తాము పరిగణిస్తున్నట్లు ఇందుకు కారకుడు ఆ ఒక్క వ్యక్తి మాత్రమే కాదని అతడి వెనకాలా మత ప్రేరేపిత, అసాంఘిక శక్తులు కూడా ఖచ్చితంగా ఉండి ఉంటాయని తాము భావిస్తున్నట్లు తెలుపుతూ, ఆ న్యాయవాది మీదనే కాకుండా వెనక ఉండి నడిపిస్తున్న వ్యక్తులందర్నీ గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు ఎవరూ సాహసించకుండా చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆర్కే ఘనపురం, జనరల సెక్రటరీ అశోక్ మైలపాక, ట్రెసరర్ మాదగాని నాగరాజు, న్యాయవాదులు ప్రవీణ్ రాజు, రఘురాంరెడ్డి,బానోత్ లాలు,బండపల్లి వెంకన్న, మధుసూదన్ వల్లపు, భాస్కర్ జెల్ల, ఎల్లేష్ మిడతపల్లి,శ్రీధర్ పెరుమాండ్ల,వెంకటేశ్వర్లు బాసిపంగు, గౌస్ తలారి, దరావత్ నాగేష్, తాటికొండ కృపావతి, చంద్రయ్య బసనబోయిన, ప్రవీణ్ యాసారపు, సంతోష్ గూగులోత్, కుమార్ బొర్రా,గురువేణు, రమేష్ బంగారు,రాజు గంధం , క్లర్క్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

### మాదిగ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా బీఅక్టోబర్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సహచర మంత్రి వడ్లూరి లక్ష్మణ్ పై చేసిన వ్యాఖ్యలు, మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా, అనుచిత వ్యాఖ్యలు చేశారని రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిగ సంఘం నాయకుడు ఖండించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని లేనిచో, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం చేసి, కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని పిలుపునిచ్చారు.



## వైభవంగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం

### 108 వ వారం దిగ్విజయంగా పారాయణ నిర్వహించిన హిందూ ఉత్సవ సమితి

వాయిస్ టుడే :రాజన్న సిరిసిరి జిల్లా బీఅక్టోబర్ 7 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలో కొలువైన ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో హిందూ ఉత్సవ సమితి వేములవాడ వారి ఆధ్వర్యంలో విజయవంతంగా 108 వ మంగళవారం సామూహిక హనుమాన్ చాలీసా, కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి "హనుమాన్ చాలీసా" ను పఠించారు అనంతరం "హిందూ ఉత్సవ సమితి" సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గుండెపోటుతో మృతిచెందిన ఏసీపీ విష్ణుమూర్తి

### అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, పోలీస్ అధికారులు

కాజీపేట, వాయిస్ టుడే: గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన ఏసీపి సబ్బతి విష్ణుమూర్తి అంతక్రియల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపిఎస్ కే.ఆర్ నాగరాజు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ (%ూజ్రూ%) సబ్బతి విష్ణుమూర్తి సోమవారం గుండెపోటుతో అనారోగ్యానికి లోనై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే మృతిచెందిన ఏసీపీ విష్ణుమూర్తి స్వగ్రామమైన ఖమ్మం జిల్లా బూర్గంపాడు కు వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏసీపీ విష్ణుమూర్తి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుపరిచితులు. గతంలో ఆయన వివిధ హోదాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేశారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన పుష్ప2 సినిమా రిలీజ్ డే సందర్భంగా జరిగిన తొక్కిసలాటపై ఏసీపీ విష్ణుమూర్తి తొక్కిసలాటకు భాధ్యుడైన హీరో అల్లు అర్జున్ పై మండిపడ్డారు. హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, హన్మకొండ జిల్లా %జీదీవీ% ఛైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, ఏసీపీ కృపాకర్, పోలీస్ అధికారులు పుల్యాల కిషన్, ప్రతాప్, విశ్రాంత పోలీస్ ఉద్యోగులు సంఘం నాయకులు, ఏసీపీ అంతక్రియల్లో పాల్గొన్నారు.



# ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడమే..

**బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయి**

**బీజేపీ ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ**

**ఓటు చోరీపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కి విజ్ఞప్తి చేస్తాం**

**ఓటు చోరీ సంతకాల సేకరణలో కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని, ఎంపీ డాక్టర్ కావ్య**




కాజీపేట, వాయిస్ టుడే: ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అని అన్నారు. ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం,బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఓటు చోరీ పై కాజీపేట చౌరస్తాలో ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కావ్య లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని..శాసన సభ ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు. దేశప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు. ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఓటు చోరీ పై బూత్ స్థాయి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ,మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు,ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని.. రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసీ సరైన సమాధానం చెప్పలేదని మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నామన్నారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు.

ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీజేపీ నాశనం చేస్తోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి పవిత్ర హక్కు అని, ఆ హక్కును చోరీ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీజేపీ ఓటు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి విజ్ఞప్తి చేస్తాం అని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి తమ సంతకాల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు విజయశ్రీ రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్, పీసీసీ ప్రధానకార్యదర్శి ఇ.వి శ్రీనివాస్, ఏఐసీసీ నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గుంటి కుమార్,సుంచు అశోక్, అజ్గర్, భరత్, బబ్లూ, గుంటి స్వప్న, మానస, రమేష్, అరూరి సాంబయ్య, గోవింద్ శ్వేత, స్థానిక యువత,మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి పొన్నం భాహిరంగ క్షేమాపణ చెప్పాలి

జమ్మికుంట అక్టోబర్ 7 (వాయిస్ టుడే): సోమవారం రోజు ఒక మీడియా సమావేశంలో సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాద లేకుండా దున్నపోతు అని దూర్భాలడటం ఇది రాష్ట్ర వ్యాప్తంగా దళిత జాతిని అవమాన పరిచినట్టే అని, ఒక సహచర మంత్రి పై ఇలా మాట్లాటం సిగ్గుచేటు అని, వెంటనే బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మా దళిత మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం 10:00 గంటలకు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించే నిరసన కార్యక్రమం కోసం జమ్మికుంట పట్టణ సి ఐ ని పర్మిషన్ కోరడం జరిగింది అని పలువురు దళిత నాయకులు తెలియజేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి దళిత నాయకులు పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మొలుగు దిలీప్, మంద రాజేష్, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, కోలుగూరి నరేష్, ఎల్కపల్లి నాని, బండారి ప్రశాంత్, జక్కే ప్రేమ్, ఎర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ తల్లి ఐదవ వార్షికోత్సవ ఉత్సవాలు

హుజురాబాద్ అక్టోబర్ 7 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో పోచమ్మ తల్లి, నాభి శిల, భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ నలు వీధులలో పోచమ్మ తల్లి ఊరేగింపు ఉత్సవాలను పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు పోచమ్మ తల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ పోతిరెడ్డి పేట పోచమ్మ తల్లి భక్తుల యొక్క మొరను ఆలకించి కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా తెలంగాణలోనే పేరుగాంచినందున పట్నం నుండి పల్లె వరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ఆమె కృపకు పాత్రులవుతారని పేర్కొన్నారు. పోతిరెడ్డి పేట పోచమ్మ తల్లి గ్రామ ప్రజలందరితోపాటు ఆ తల్లిని అనునిత్యం దర్శించుకునే భక్తులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించునట్లు ఎల్లవేళలా ఆ తల్లి తమ దీవెనలను అందించాలని వేడుకొన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరము గ్రామ ప్రజలందరూ ఇంతకు రెట్టింపైన ఉత్సాహంతో అమ్మవారి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ గ్రామానికి గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కోరినారు. కార్యక్రమములో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, సందేల వెంకన్న, జూపాక కృష్ణమూర్తి, చందుపట్ల రాజేందర్, మామిడి రమేష్, చౌ ల్లేటి హరికిషన్, వెన్నంపల్లి నాగరాజు, బొల్లవేణి శంకర్, మంతెన సురేందర్, మంద సదాశివరెడ్డి, చెన్నోజు భద్రయ్య, తాటికొండ సదానందం, వెన్నంపల్లి శ్రీనివాస, ఎలుక పల్లి మనీ, జూపాక రామన్న తో పాటు గ్రామ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఆకస్మిక వాహనాల తనికి నాలుగు వాహనాలు సీజ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 7: జిల్లా రవాణాశాఖ వాహన ప్రత్యేక తనిఖీలో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాలతో బోయిన్పల్లి మండలం కొదురుపాక నుండి బోయినపల్లి చుట్టూ గ్రామాలలో మోటారు వాహనాల సహాయక తనిఖీ అధికారి రజనీ దేవి విస్తృత తనిఖీలు చేపట్టి వాహనములకు సంబంధించిన సరియగు పత్రాలు లేని నాలుగు వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. ఇట్టి తనిఖీల్లో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా వాహనంలకు చెల్లించాల్సిన పన్ను,బీమా, ఫిట్నెస్ కండిషన్, పర్మిషన్,పొల్యూషన్, లైసెన్సులు తమ వెంట ఉండేట్టు చూసుకోవాలని తెలిపారు. టాక్స్ కట్టని వాహనంలకు తనిఖీలో భాగంగా రవాణా శాఖ అధికారులు పట్టుకొని సీజ్ చేస్తే 200 పర్సెంట్ అదనపు రూపాయలు చెల్లించవలసి వస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికులను సీట్లకు మించి అధికంగా తీసుకెళ్లొద్దని, సరుకు రవాణాకు సంబంధించిన వాహనాలు అధికలోడు తీసుకువెళ్లద్దని,వాహన యజమానులకు సూచించారు.ద్విచక్ర వాహనంలకు సంబంధించి 15 సంవత్సరములు కాలపరిమితి దాటిన సొంతానికి వాడుకునే అన్ని వాహనములు తప్పనిసరిగా గ్రీన్ టాక్స్ చెల్లించి మీ వాహనములను పునరుద్ధించుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న ఆటో రిక్షా యూనియన్ తో సమావేశం ఏర్పాటు సూచనలు సలహాలు తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఇట్టి తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా సహాయక మోటారు వాహనాల అధికారిని రజినీ దేవి మరియు బోయిన్పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత



కరీంనగర్, అక్టోబర్ 07 (వాయిస్ టుడే): మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ మండలం చెంజర్లకు చెందిన పిల్లలు లేని దంపతులు వారి రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత మాత్రమే తీసుకోవాలని అన్నారు.బంధువులు,రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం,కరీంనగర్ లో సంప్రదించా లన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,శిశుగృహ మేనేజర్ తేజస్విని, ఎల్.సి.పి.ఓరాజు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం - బ్లూ కోల్ట్స్ సర్వీస్‌లో మహిళా పోలీస్‌లు

**జమ్మికుంట పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్**



జమ్మికుంట అక్టోబర్ 7 (వాయిస్ టుడే): మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం అందించడానికి జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇకనుండి ఉదయం వేళల్లో బ్లూ కోల్ట్స్ విధులను మహిళా కానిస్టేబుల్స్ కూడా నిర్వహిస్తారని, తద్వారా మహిళలకు మరింత రక్షణ కలిగి వారి సమస్యలకు సత్వర పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటానని పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా తమకు ఎలాంటి సమస్య ఉన్న 100 నంబర్ కి డయల్ చేయాలని, తద్వారా మహిళా బ్లూ కోల్ట్స్ సిబ్బంది అందుబాటులోకి వచ్చి సమస్యల పరిష్కారం సత్వరం జరుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్

**మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ జిల్లా ఏర్పాటు**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

హనుమకొండ, వాయిస్ టుడే: జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీమ్ అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. మంగళవారం కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మా రెడ్డి లతో కలిసి వినయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్ కు సముచిత గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని.. కొమురం భీమ్ జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు



కరీంనగర్,అక్టోబర్ 07(వాయిస్ టుడే): బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోనికోర్టు చౌరస్తలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికుండ విక్రమ్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం విక్రం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలమంతా గత 22 నెలలుగా పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని,ఈ రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజేస్తం అని,42 శాతం రిజర్వేషన్లు ఇది బీసీలకు ఇది ఎవరికి ఇచ్చే బిక్ష కాదు అని విక్రమ్ గౌడ్ హెచ్చరించారు.రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలియనిది కాదు,ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమానికి పూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది. రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది.కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ,మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి జిల్లా, నియోజకవర్గ,మండల కేంద్రాలలో మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే,బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీసీ ఉద్యమ నేత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ పిలుపును ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎన్నం ప్రకాష్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి,యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్ ,రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్,రాష్ట్ర ప్రచారకర్త జిఎస్ ఆనంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ ,పార్లమెంట్ కన్వీనర్ కాయతోజి బ్రహ్మాచారి,గంగిపల్లి అరుణ,దేవరకొండ సంతోషిని,బోయిని ప్రశాంత్ ,బియ్యం తిరుపతి,బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.